కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శనివారం 20, జనవరి 2024
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# పీహెచ్‌సీని సందర్శించిన లింగాల

మధుర, కెరటం న్యూస్

మాటూరు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గ్రామస్తులు ఆసుపత్రి చుట్టూ ప్రహరీ గోడ మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. అనంతరం గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుల్లెద్దుల సుందర్ రావు అనారోగ్యంతో ఉండడంతో వారిని పరామర్శించినారు. అనంతరం మర్లపాడు మాజీ సర్పంచ్ వేల్పుల గంటయ్య అనారోగ్యంతో ఉండటం తో వారి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులు మొదలగు వారు పాల్గొన్నారు.



# చిల్లర వేషాలు మానుకోండి..

- హౌసింగ్ సొసైటీ పేరుతో కోట్లు దండుకున్నది మీరు...
- అక్రమాలకు పాల్పడిందిగాక మాపై నిందలా..?
- యూనియన్ ఆఫీసును మేం ఆక్రమిస్తే ఇంతకాలం ఏం చేశారు..?
- దళితబంధులో మీ బాగోతం తప్పకుండా బయటపెడతాం..
- టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అఫ్జల్ హసన్, సాగర్ వార్నింగ్



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి

ఇకనైనా మీ చిల్లర వేషాలు మానికోండి... హౌసింగ్ సొసైటీ పేరుతో కోట్లు దండుకున్నది మీరు... అక్రమాలకు పాల్పడింది గాక మాపై నిందలా..? యూనియన్ ఆఫీసును మేం ఆక్రమిస్తే ఇంతకాలం ఏం చేశారు..? దళితబంధులో మీ బాగోతం తప్పకుండా బయటపెడతాం.. అని టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అఫ్జల్ హసన్, సాగర్ వార్నింగ్ ఇచ్చారు. ఇటీవల టీఎన్జీఓస్ లో పాత, కొత్త యూనియన్ పేర్లతో జరుగుతున్న ఆధిపత్య పోరులో అఫ్జల్ హసన్, ఆర్ వీ ఎస్ సాగర్ వారి వ్యతిరేక వర్గం పై తీవ్రంగా ఆరోపించారు. ఈ మేరకు వారు ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఆ వివరాలు వారి మాటల్లోనే..

'టీ ఎన్ జీ ఓస్ యూనియన్ ను అక్రమంగా ఆక్రమించారు అన్నారు. మరి గత 2 సంవత్సరాలు ఎం మిగతా 2లో..



# రైతులను మోసం చేస్తే లైసెన్స్‌లు రద్దు

## కలెక్టర్ వి.పి.గౌతమ్ హెచ్చరిక

ఖమ్మం వ్యవసాయం, కెరటం న్యూస్

మిర్చి కొనుగోలులో రైతులను ట్రేడర్లు మోసం చేస్తే లైసెన్స్ లు రద్దు చేస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ హెచ్చరించారు. కలెక్టర్ శుక్రవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ను సందర్శిం చి, మిర్చి కొనుగోళ్ళను తనిఖీ చేశారు. మిర్చి రైతులతో సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఎంత మేర దిగుబడి వచ్చింది, ఎంత ధర వస్తుంది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాణ్యమైన మిర్చికి ధర తగ్గిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. ఇప్పటికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశాల మేరకు మార్కెటింగ్ సంచాల కులు, ఉన్నతాధికారులు ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కీ వచ్చి, మిర్చి ధర విషయమై చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నాణ్యత మేరకు ధర రావడం లేదని ఆరోపణలు వస్తున్నట్లు, ఇట్టి విషయమై ముగ్గురు వ్యవసాయ అధికారులు, తాల్, వైరస్ నాణ్యత ప్రమాణాల పరీక్షకు ఉద్యానవన శాఖ మిగతా 2లో..

# గుండె జబ్బుతో ఇంటర్ విద్యార్థిని మృతి



కెరటం న్యూస్ జనవరి 19 దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్న దుమ్ముగూడెం మండలం గౌరవరం గ్రామానికి చెందిన మట్ట అనూష అనారోగ్యంతో చికిత్స పొందుతూ హైదరాబాద్ లో మృతి చెందింది గౌరవరం గ్రామానికి చెందిన ఆదివాసీ రైతు మట్ట నాగేశ్వరరావు కుమార్తె అనూష గత కొంతకాలంగా గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతుంది కుటుంబీకులు ఆమెకు వైద్యం చేయించడం కోసం ఇటీవలే కొద్ది రోజుల క్రితం హైదరాబాదు ఓ ప్రైవేటు హాస్పిటల్ చేర్పించి చికిత్స చేస్తున్నారు కాగా శుక్రవారం చికిత్స పొందుతూ అనూష మృతి చెందింది అనూష మరణంతో గౌరవరం గ్రామంలో విషాదం అలముకుంది ఇంటర్ చదువుతున్న అనూష మునుముందు చదువుల్లో రాణించి మంచి ఉద్యోగం చేసి కుటుంబాన్ని అదు మిగతా 2లో..

# చిల్లర వేషాలు మానుకోండి..

(మొదటిపేజీ తరువాయి..)

చేశారు? కోర్ట్ లు చట్టాలు లేవ? పాత కమిటీ అధ్యక్షుడు రాజీనామా చేయ లేదా ?(మా దగ్గర కాపి ఉంది ), ఎవరైతే ఈ రోజు ప్రెస్ మెట్ పెట్టారో వారు గత రాష్ట్ర కార్యవర్గసభ్యులు గా ఉన్నారు .అలాగే ఖమ్మం జిల్లా, అధ్యక్ష కార్యదర్శులు జిల్లా కార్యవర్గం సమావేశం నిర్వహించి కొత్త అడ్హాక్ కమిటీని నియమించే పూర్తి అధికారం కేంద్ర సంఘ నిర్ణయానికి వదిలేస్తూ చేసిన తీర్మానం (కాపీ మా దగ్గర ఉంది. )ఏదైతే మా కార్యవర్గ నియాయమించ బడిందో ఆ సభకు ఇదే సో కాల్డ్ కొణిదెలా శ్రీనివాస్ (బుల్లెట్ )అధ్యక్షత వహించారు వాటికి సంబంధించిన ఫోటోస్ కూడా ఉన్నాయి గత అధ్యక్షుడు రాజీనామా కాపీ కూడా మా దగ్గర ఉన్నది. రాష్ట్ర నాయకత్వ నియమించిన అడ్హాక్ కమిటీలో నాతో పాటు పాత కార్యవర్గ జిల్లా కార్యదర్శి గా ఉన్నటువంటి గంగవరపు బాలకృష్ణ, జిల్లా మాజీ అసోసియేషన్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మరో జిల్లా కార్యవర్గ సబ్యులు అయిన వల్లోజి శ్రీనివాస్ కూడా ఆదే అడహాక్ కమిటీ లో సబ్యులుగా ఉన్నది వాస్తవం కాదా ?(ప్రొసిడింగ్ )ఉంది.

అడహాక్ కమిటీ నియమించిన తరువాత జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర నాయకత్వం ఇచ్చినటువంటి రసీదు బుక్కులతో 2400 మంది ప్రభుత్వ ఉద్యోగులను సభ్యత్వం చేర్పించి అట్టి పైకం మొత్తం కేంద్ర సంఘానికి చెల్లించి రిసిప్ట్ తీసుకోవటం జరిగింది. ఆ సభ్యత్వనికి సంబంధించిన 100 రూపాయల తప్ప గడిచిన 2 సంవత్సరలలో ఏ ఒక్క ప్రాధమిక సబ్యల నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా సంఘ కార్యక్రమలు నిర్వహించిన సంగతి జిల్లా లోని ప్రతి ఒక్క ప్రాధమిక సభ్యులకు తెలిసిందే.

జిల్లా లో ఉన్న 8 తాలూకా యూనిట్ లో సగానికి పైగా మీరు నియమించిన అధ్యక్ష కార్యదర్శి లే ఇప్పటికి కొనసాగుతున్నారు. అలాగే (32) ఫోరం ల లో కూడా ఏ ఒక్క కార్య వర్గాన్ని కూడా మార్పు చెయ్యటం జరగలేదు అలాగే 8 తాలూకా యూనిట్ ల అధ్యక్ష కార్యదర్శిలు, 32 ఫోరమ్ ల అధ్యక్ష కార్యదర్శులను అడిగితే గత ప్రభుత్వ హయంలో మీ 8 సంవత్సరాలలో మీ అధీనం లో ఉన్న యూనియన్ పరిపాలన, గత రెండు సంవత్సరాలు లలో మా అద్వర్యం లో జరిగిన పరిపాలన ఏ విధంగా ఉందొ వారిని ఆడిగిచూడండి.

మీ హయం లో మీ అద్వర్యం లో నడిచిన హౌసింగ్ సొసైటీ భూమి లేకపోయినా పక్కనే ఉన్న అసైన్మెంట్, సీలింగ్, ఎస్ ఎస్ పీ, గ్రీన్ బెల్ట్ భూములను ఆక్రమించి ప్రభుత్వం సొసైటీ కి ఎకరకి రూ. 40 వేలకు ఇస్తే సుమారు 300నుంచి 500 మంది ప్రాధమిక సబ్యుల నుంచి 175 గజాల ప్లాట్ల కి 3 లక్షలు వసూలు చేసి ఇంకా వారిని ప్లాట్ ల పేరుతో మోసాగిస్తున్నది నిజం కాదా ?

అది మీ ఆధ్వర్యంలో లో నడిచిన సొసైటీ కాదా? అన్ని ప్రభుత్వ సంస్థల విచారణలలో మీ అక్రమాలు నిరూపితమయి కోట్ల రూపాయల రికవరీ తప్పించుకోవడానికి మీరు వేసే ఈ చిల్లర వేషాలు ప్రతి ఒక్క ప్రాధమిక సభ్యులు గమనిస్తున్నారు.

మీరు ఆరోపిస్తున్న కొత్త హౌసింగ్ సొసైటీ ఇప్పటి వరకు సొసైటీ లో సభ్యత్వం లేనివారు మాత్రమే సభ్యులు గా చేర్పించటం జరిగింది. అది కూడా కోపరేటివ్ శాఖ కి కట్టివలసిన 330 రూపాయలు తప్ప పైన ఒక్క రూపాయి కూడా ఏ ప్రభుత్వ ఉద్యోగి నుంచి తీసుకోలేదు. సుమరు 1500 మంది సభ్యత్వం చేరినారు వారిని అడిగి తెలుసుకోండి .అలాగే వారు ఈ రోజు సభ్యత్వం వద్దు అనుకుంటే వారు చెల్లించిన 330 తిరిగి వారికి వస్తాయి.

మీరు ఆరోపించినట్టు సదరు సొసైటీ లో మా సంఘ బాధ్యులకు ఏ ఒక్కరికి సభ్యత్వం కానీ ప్రమేయము లేదు అది పూర్తిగా పాత సొసైటీ కి సంభంధం లేని వ్యక్తులకు ఇప్పటివరకు ఏ సొసైటీ లో సభ్యత్వం లేని వారికీ మాత్రమే అడ్ హాక్ కమిటీ వేసి నియమిచటం జరిగింది దానికి గాను మీరు ఏ ఎంక్వయిరీ వేసిన మేము సిద్ధం అప్పుడు వాస్తవాలు అన్ని బయటకు వస్తాయి,

15 సంవత్సరల క్రితం సొసైటీ పేరు తో మీరు చేసిన దందాలను ప్రశ్నించినందుకే యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు గా ఉన్న నన్ను ఏలూరి కుట్ర పూరితంగానే బయటకు పంపించాడు ఇందులో రంగరాజు ప్రమేయం ఏమి లేదు,

తరువాత 20.అక్టోబర్ 2016 న టీ ఎన్ జీ ఓ ఫంక్షన్ హాల్ ఖమ్మం లో జరిగిన సర్వ సభ్య సమావేశంలో అప్పటి టీఎన్జీఓస్ రాష్ట్ర అధ్యక్షులు కారం రవీందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిళ్ల రాజేందర్ అప్పటి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కురపాటి రంగరాజు ఆహ్వానం మేరకు టీఎన్జీఓస్ యూనియన్ లో తిరిగి చేరి టీ ఎన్ జీ ఓ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ జిల్లా యూనిట్ కి 3 సంవత్సరాలు జిల్లా కార్యదర్శిగా పని చేయటం జరిగింది. వాస్తవాలు తెల్వకుండా ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు.

హైదరాబాద్ హౌసింగ్ సొసైటీ లో మిమ్మల్ని వెనక ఉండి నడిపిస్తున్న మీ నాయకుడికి ఎన్ని ప్లాట్స్ ఉన్నాయో అందరికి తెలిసిందే బహిరంగ చర్చ పెడితే వాస్తవాలు బయటకు వస్తాయి.. ఎన్నికలకు ఒక నెల ముందు వరకు మీరు మీ నాయకుడు అదే మంత్రిగారి అండదండలతో అర్హత లేకున్నా జిల్లా అధికారి పోస్ట్ వెలగ పెట్టి దళిత బంధు స్కీంలో ట్రాక్టర్ లు, కార్లు, గొర్రెలు, బర్రెల కేటాయింపు లో 10శాతం కమిషన్ షోరూం ల నుంచి దళారుల నుంచి తీసుకొని కోట్ల రూపాయల అవినీతి ని కూడా త్వరలో బైట పెడతాం.

భాగ్యనగర్ హౌసింగ్ సోసిటీ లో గత ప్రభుత్వ అనుమతి తో కేంద్ర సంఘ కార్యవర్గ తీర్మానం ప్రకారం 33 జిల్లాల లోని కొంత మంది జిల్లా భాద్యులకు సబ్యత్వం ఇవ్వటం జరిగింది అక్కడ ఎవరు లక్షలు వసూలు చేసిన సందర్భంలేదు.

సంఘానికి సంభంధం లేకుండా రాష్ట్ర కమిటీ ఆదేశాల పేరుతో సంఘంలో కనీసం ప్రాధమిక సభ్యత్వం కూడా లేని మీరు కార్యాలయలు తిరుగుతూ ప్రెస్ మీట్ లు నిర్వహిస్తూ టీఎన్జీఓస్ జిల్లా నాయకుల పేరు ను రాష్ట్ర కమిటీ పేరును బద్నాం చేస్తున్నది మీరే.

త్వరలో సంఘ బాధ్యులు ఎవరు బయట వ్యక్తుల్లో ఎవరు అనేది ఇదే కేంద్ర నాయకత్వం నిర్ణయించటం జరుగుతుంది.

ఎవరైతే ఈ రోజు ప్రెస్ మీట్ లో వేదిక మీద కూర్చుని మాట్లాడారో ,వెనక ఉండి ఎవరై తే మీతో మాట్లాడిచారో ఎవరికి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ఉన్నాయో ఎవరైతే సొసైటీ ,సంఘాన్ని అడ్డం పెట్టుకొని గత 10 సంవత్సరాలలో బినామీ పేర్లతో అపార్ట్మెంట్ లు, ప్లాట్ ల బిజినెస్ లు చేస్తున్నారో, సంఘం సొసైటీ లో రాక ముందు మీ ఆస్తులు ఇప్పుడు ఉన్న మీ ఆస్తుల చిట్టా మొత్తం బయటకు తీస్తున్నాం.

గత పదేళ్ళలో ప్రభుత్వ ఉద్యోగుల నుంచి మీరు వసూలు చేసిన డబ్బును కక్కించి మీ అక్రమ ఆస్తుల చిట్టను ప్రభుత్వనికి సమర్పించి మీ పై చట్టపరమైన చర్యలు తీసుకునేల చేస్తాం.

ఇప్పటికైనా మీ ప్రవర్తన మార్చుకోక పొతే ఉద్యోగులే మీకు తగిన బుద్ధి చెపుతారు.

ప్రభుత్వ ఉద్యోగులను గందరగోళ పరచి సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారాలు చేస్తే మీ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుంది' అని టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అఫ్జల్ హసన్, ఆర్ వీఎస్ సాగర్ తెలిపారు.

# రైతులను మోసం చేస్తే లైసెన్స్‌లు రద్దు

## కలెక్టర్ వి.పి.గౌతమ్ హెచ్చరిక

(మొదటిపేజీ తరువాయి..)

నుండి సాంకేతికున్ని వ్యవసాయ మార్కెట్ లో నియమించినట్లు, వీరు మార్కెట్ లో రైతులకు పూర్తి సమయం అందుబాటులో ఉంటారని తెలిపారు. జెండా పాట రూ.20 వేలు ఉండగా, శుక్రవారం రూ. 20 వేల 5 వందలకు ధర పలికిందన్నారు. గురువారం రూ. 21 వేల 3 వందల ధర పలికినట్లు ఆయన తెలిపారు. వైరస్, తుఫాను వల్ల నాణ్యత తగ్గిన మిర్చి రూ. 13 నుండి 17 వేల ధర వచ్చిందన్నారు. ధాన్య కొనుగోలులోలా మిర్చి కొనుగోలులో తేమ శాతంపై చర్యలు తీసుకోవాలన్నారు. నాణ్యత పేరుపై రైతులను ట్రేడర్లు నష్టపరిస్తే చర్యలు తప్పవని, వారి లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి బస్తా కొనుగోలు అయ్యే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, పిడి ఎంఐపి రమణ, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి బజారు, అధికారులు ఉన్నారు.

# గుండె జబ్బుతో ఇంటర్ విద్యార్థిని మృతి

(మొదటిపేజీ తరువాయి..)

కుంటుందనీ తల్లిదండ్రులు కుటుంబీకులు కలల కంటున్న తరుణంలో గుండె జబ్బు రూపంలో అనూష అని మరణం ఆవహించడంతో అనూష మరణంతో కుటుంబీకులు బోరున విలపించారు తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని చలాకిగా అందరితో కలిసి మెలిసి ఉండే అనూష ఇక లేదనే వార్త విని కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు తోటి విద్యార్థిని విద్యార్థులు దిగ్భాతిని వ్యక్తం చేశారు.



# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

## - ఆర్డీవో మాలో మంగీలాల్ హెచ్చరిక

**కెరటం న్యూస్ జనవరి 19 దుమ్ముగూడెం:**

ఇటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాచలం రెవెన్యూ డివిజనల్ అధికారి మాలోతు మంగీలాల్ హెచ్చరించారు ఇసుక అక్రమ రవాణా విచ్చలవిడిగా జరుగుతుందన్న వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఆర్డిఓ మంగీలాల్ శుక్రవారం తురుబాక గ్రామములో గల ఇసుక క్వారీని పరిశీలించారు. ఈ క్వారీలోకి ఇతర వాహనాలు లోనికి వెళ్లకుండా జేసీబీ సహాయంతో ట్రెంచ్ ఏర్పాటు చేయించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే అట్టి వాహనాలపై వాహనదారులపై కేసులు నమోదు చేసి సీజ్ చేయాలని అధికారులు కార్యక్రమంలో శ్రీ పి. చంద్రశేఖర్ తహసీల్దార్, జి.గనుల శాఖ రాయల్టీ ఇన్స్పెక్టర్ జి నిరంజన్ గిర్దావర్ శ్రీ ఆది నారాయణ, పి. లక్ష్మయ్య, సర్వేయర్ సున్నం నర్సయ్య లు పాల్గొన్నారు.

# సర్పంచులపై కేటిఆర్‌ది కపట ప్రేమ

కొణిజర్ల, కెరటం న్యూస్



ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ నేత పెద్దమునగాల గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ... సర్పంచులు తాము చేసిన పనులకు బిల్లులు రాక బాధపడుతున్నారని వారికి తాను గోంతుకై పోరాడుతానని చెప్పడం హాస్యస్పదమని పెద్దమునగాల గ్రామ సర్పంచ్ విమర్శించారు. సర్పంచ్ పెండింగ్ బిల్లులపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను శు క్రవారం ఆయన ఒక ప్రకటనలో ఖండించారు పదేళ్ల అధికారంలో ఉండి బీఆర్ఎస్ పాలకులు సర్పంచులకు చెసింది ఏమిటని ప్రశ్నించారు. కేటీఆర్ కు నిజంగా సర్పంచుల సమస్యలపై ప్రేమ ఉంటే పది సంవత్సరాలలో అనేక మంది సర్పంచులు ఆర్థిక ఇబ్బందులతో ఎందుకు ఆత్మ హత్య చేసుకుంటారని ప్రశ్నించారు. పంచాయితీరాజ్ వ్యవస్థను నాశనం చేసిన కేటీఆర్ సర్పంచుల బాధల గూర్చి మాట్లాడడం విడ్డూరమని విమర్శించారు. సర్పంచుల సమస్యలపై పోరాటం చేస్తామని కేటీఆర్ చెప్పడం సిగ్గు చేటని అన్నారు.




## ఆరవ రోజుకి చేరిన భవన నిర్మాణ కార్మికుల సమ్మె, రాస్తారోకో

కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి

గార్ల మండలం లో గత ఆరు రోజుల నుండి అందోళన నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మికులు 45 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికుల కు పెన్షన్ లు ఇవ్వాలి నవతెలంగాణ-గార్ల: 45 సంవత్స రాలు నిండిన ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికుడికి 4వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల కూలీ ధరలు పెంచాలని తెలంగాణ బిల్డింగ్ మరియు అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె శుక్రవారం 6వ రోజుకు చేరుకున్న సందర్భంగా పట్టణంలో అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలి చాలని కూలీ ధరలతో నిత్యం అడ్డాల మీద కు వచ్చి కుటుంబాలను పోషించుకుంటున్నారని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలీ ధరలు పెంచాలని, కార్మికుల కు ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు,మేస్త్రీ లు శ్రీను, మౌలానా,వీరయ్య, సత్యం, లల్లు, వెంకన్న , తాళ్లూరి రవీందర్ బి వెంకన్న, సత్తి , ఎల్లయ్య , మాధవరావు, నాగేశ్వరరావు ,లాలు, ఏసు,యాదగిరి,కూలీ లు తదితరులు పాల్గొన్నారు.





# పలువురు బాధితులకు ఆత్మ కమిటీ చైర్మన్ పరామర్శ

కొణిజర్ల, కెరటం న్యూస్

ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో వివిధ అనారోగ్య సమస్యలతో వైద్యం పొందుతున్న పలువురు పేసెంట్స్ ను శుక్రవారం పరామర్శించిన వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పారు. ప్రధానంగా కొణిజర్ల మండలం లింగగూడెం పంచాయితీకి చెందిన పలిమేల లక్ష్మయ్య,



అమ్మపాలెం గ్రామానికి చెందిన ఏసోబు అనారోగ్య కారణంగా ఖమ్మం నగరంలో ప్రభుత్వ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని డాక్టర్లు కోరిన వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు. ఈ సందర్భంగా వారిని పరామర్శించి, అండగా ఉంటామని కోసూరి భరోసా ఇచ్చారు.



## కార్మెల్ మాత వార్షికోత్సవ వేడుకలు

- ఉదయం నుంచి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలో పాల్గొన్న సంఘస్తులు
- సాయంత్రం సంస్కృతిక నాటికలతో అలరించిన నాట్య బృందం

బోనకల్, కెరటం న్యూస్

బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలోని ఆర్ సీ యమ్ సంఘం వారి ఆధ్వర్యంలోని కార్మెల్ మాత ప్రతిష్ఠ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, గ్రామస్తులు మరియు సంఘస్తులు ఉదయం నుంచి, విచారణ గురువులు ఫాదర్ మలమట్టి ఏసురత్నం ఆధ్వర్యంలో, భక్తిశ్రద్ధలతోని ప్రార్థనలో పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు, అలాగే గ్రామంలోని సందడి వాతావరణాన్ని నెలకొల్పినారు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ప్రార్థనలు నిర్వహించిన వారు ఫాదర్ తుడుం థామస్, ఫాదర్ రఫాయిల్, అంతేకాకుండా సాయంత్రం జ్యోతిర్మాయ యాన్ మేటర్ వారిచే కళా ప్రదర్శనలు. గుడ్డివానికి చూపు, దేవుడు ఈ లోకం ఎలా సృష్టించాడు, కొన్ని హాస్య నాటికలు ప్రదర్శించడం జరిగింది. ప్రదర్శించిన వారు, దారిల్లి సుందర్రావు మాస్టర్, ఆధ్వర్యంలో వారి కళాబృందం చే ఈ హాస్య నాటికలు ప్రదర్శించబడ్డాయి ఈ కార్యక్రమాల్లో సంఘ పెద్దలు, యూత్ కార్మెల్ మాత యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే కోరం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి

ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేసిన ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించినా ఎమ్మెల్యే కోరం కనకయ్య గార్ల మండలం, పెద్దకిష్టపురం ఎంపీటీసీ ఆలోత్ పరేంగన్, పుల్లూరు ఎంపీటీసీ బానోత్ మంజుల, బీఆర్ఎస్ పార్టీ మండల ఆర్గనై జింగ్ కార్యదర్శి మాలోత్ సురేష్ ఈరోజు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనక య్య సమక్షంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జడ్పీటీ సీ జాటోత్ ఝాన్సీ లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి ఇల్లందు మాజీ మార్కెట్ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు నాయకత్వం లో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు... వీరందరికీ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సాధారంగా పార్టీలోకి ఆహ్వానించినారు. కార్యక్రమంలో శేరిపురం ఎంపీటీసీ బట్టు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు హతిరామ్, సుందర్, కోటేష్, యాకుబ్ పాషా పాల్గొన్నారు.

## విలేఖరి కుమార్తె వివాహానికి హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య

కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి

గార్ల మండలం కేంద్రానికి చెందిన మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు నవ భూమి దినపత్రిక రిపోర్టర్ షేక్ బుడాన్ కుమార్తె వివాహం ఈరోజు గార్ల మండల కేంద్రంలోని ఫంక్షన్ హాలులో జరుగుతున్న వివాహానికి ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య హాజరై వధూవరులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో గార్ల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, ఎంపీటీసీ బట్టు నాగరాజు, చాంద్ మాల్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పెండింగ్ వర్క్‌లకు నిధులు కేటాయించాలి

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రావూరి వెంకట్రామయ్య

కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి

గార్లరాంపురం బ్రిడ్జికి నిధులు కేటాయించి, రాంపురం వద్ద పాకాల వీటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు కి కృషి చేయాలని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రావూరి వెంకట్రామయ్య నేతృత్వంలో బుధవారం మరిపెడలో డోర్నకల్ ఎమ్మెల్యే డా"రామచందర్ నాయక్ ను కలిసి విన్నవించారు. మండలంలో పెండింగ్ లో ఉన్న పాకాల ఏటి పై చెక్ డ్యాం తో పాటు జీవంజిపల్లి నుంచి డోర్నకల్ మండలం లోని దుబ్బతండా వరకు రోడ్డుని నిర్మిస్తే గార్ల ,డోర్నకల్ మండలం మధ్య మార్గం సుగుమవుతుంది. ఎన్నో ఏళ్ళు గా దుబ్బతండా ప్రజలు గండి, జీవంజిపల్లి మీద రాకపోకలు సాగిస్తున్నారు. దుబ్బతండ తో పాటు పది తండాల ప్రజలు గతం లో ఎన్నోసార్లు దుబ్బ తండా ప్రజలు గార్ల ,జీవంజిపల్లి మీద గా రోడ్డు వేస్తే అన్నివిధాల సదుపాయాలు అందుబాటు లో ఉంటాయి. ఎన్నో సార్లు వినతి పత్రాలు గత ప్రభుత్వ ఎమ్మెల్యే కి ఇచ్చారని పేర్కొన్నారు . పెండింగ్ లో ఉన్న సమస్యలపై నిధులు మంజూరు చేయవలసింది గా వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేలను కలిసిన వారిలో రావూరి మోహన్ రావు తదితరులు ఉన్నారు.





# విలేకరి సంపసాల వెంకటేశ్వర్లును పరామర్శించిన జీవన్ లాల్ యువసేన నాయకులు..

కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి

గార్ల మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఆంధ్ర జ్యోతి దిన పత్రిక విలేకరి సంపసాల వెంకటేశ్వర్లు ఇటీవల కాలుకు గాయం కావడంతో సమాచారం తెలుసుకున్న జీవన్ లాల్ యువసేన నాయకులు, అయిన అజ్మీర వీరన్న, బండారి కృష్ణ సంపసాల నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగినది. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్ర ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్ గారికి ఈ విషయాన్ని తెలపడంతో ఫోన్ లో వెంటనే జీవన్ లాల్ సంపసాలతో మాట్లాడి ధైర్యం కల్పించారు. యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని సమాజ అభివృద్ధి మరియు మంచి, చెడులను, బయటకు వెలికి తీయుటకు ఎల్ల వేళలా పనిచేయాలని జీవన్ లాల్ కోరారు. పరామర్శించిన వారిలో రవీందర్ పాల్గొన్నారు.



# భరత్ విద్యా సంస్థల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం సతీమణి

మధిర, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని భరత్ విద్యాసంస్థల అధినేత శీలం విద్యాలత వెంకటరెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ను శుక్రవారం మధిర నియోజకవర్గం శాసన సభ్యులు,తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, రంగా హనుమంతరావు, పాటిబండ్ల సత్యం బాబు, కోనా దని కుమార్, దేవిశెట్టి రంగా, ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, నాగరాజు, పిఈటి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

## - మల్లు నందిని విక్రమార్క

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

విజయవాడలోని ఇంద్ర కీలాద్రిపై వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో తెలంగాణ రాష్ట్రం ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క గారు ఈరోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ కనకదుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ కమిషనర్ వాణి మోహన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రంగా హనుమంతరావు, కౌన్సిలర్ కోన ధనికుమార్, సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ నెహ్రూ, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, టీవీ రెడ్డి, నిడమనూరు వంశీకృష్ణ, తన్నీరు రామకృష్ణ పాల్గొన్నారు.



# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై జీనత్ కుమార్ నీ సన్మానించిన విలేఖరులు..

కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి

గార్ల మండలం స్థానిక పోలీస్ స్టేషన్ కి బదిలీ పై విచ్చేసిన గార్ల నూతన ఎస్సై ఎన్. జీనత్ కుమార్ నీ స్థానిక విలేఖరులు కలిసి సన్మానించారు ఈ కార్యక్రమం లో వల్లపుదాసు వేంకటేశ్వర్లు, (కెరటం దిన పత్రిక) గద్దపాటి నరసింహా రావు (ప్రజా జ్యోతి దినపత్రిక) రావు బాసిపంగు పవన్ కుమార్ (సామాజిక తెలంగాణ దిన పత్రిక) విలేఖరులు కలిసి శాలువా కప్పి సన్మానిచి శుభాకాంక్షలు తెలిపినారు.



# వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మల్లు నందిని ప్రత్యేక పూజలు

మధిర, కెరటం న్యూస్

చిన్న తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన ఖమ్మం జిల్లా జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ మల్లు నందిని పూజలో నిర్వహించినారు ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ మాజీ కమిటీ చైర్మన్ శ్రీ రంగ హనుమంతరావు దంపతులు మరియు జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దంపతులు మరియు గుర్రాల శ్రీనివాసరెడ్డి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించినారు.



# రైల్వేస్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ నెంబర్లు ఎన్నిక

మధిర, కెరటం న్యూస్

మధిర రైల్వేస్టేషన్ కన్సల్టేటివ్ కమిటీలో మెంబర్లు గాబిజెపి మదిర అసెంబ్లీ కన్వీనర్రైల్వేస్టేషన్ కన్సల్టేటివ్ కమిటీలో మెంబర్లు గాబిజెపిర్ ఏలూరి నాగేశ్వరరావు, బిజెపి జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, బిజెపి మండల, పట్టణ అధ్యక్షులు గుండా చంద్రశేఖర్ రెడ్డి, పాపట్ల రమేష్,నామినేట్ చేశారు.ఏ మేరకు వారు మమ్ములను నామినేట్ చేసినందుకు సంతోషిస్తూ రైల్వే అసిస్టెంట్ డివిజనల్ కామర్షియల్ మేనేజర్, ఐ ఎస్ ఆర్ మూర్తి కి, సహకరించిన కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి కి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణకి, కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్.టి.ఎఫ్. సంఘ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

మధిర, కెరటం న్యూస్

శుక్రవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మధిర తాసిల్దార్ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఎస్.టి.ఎఫ్ ఉపాధ్యాయ సంఘ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.టి.ఎఫ్ నాయకులు కోటారెడ్డి, కమాల్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

